# 'జాగృతి' రాష్ట్ర స్థాయి సాంస్కృతిక పోటీలు

విద్యార్థులకు స్వామి వివేకానంద భావనలను అందించి వారి వ్యక్తిత్వ నిర్మాణానికి దోహదం చేసే ఉద్దేశ్యంతో, స్వామి వివేకానంద 150వ జయంతి వేడుకల సందర్భంగా రామకృష్ణ మిషన్, విజయవాడ వారు 'జాగృతి' – రాష్ట్ర స్థాయి సాంస్కృతిక పోటీలను నిర్వహించిన విషయం మీకు తెలిసినదే. ఈ పోటీల్లో 70 వేల మంది పాల్గొనగా 322 మంది తుది దశ పోటీలకు అర్హత పొందారు. వారిలో 202 మంది పోటీలకు హాజరయ్యారు. 12 ఫిబ్రవరి, 2012 తారీఖున ఉదయం నుంచి వ్యాసరచన, క్విజ్, వక్తృత్వ పోటీలు రామకృష్ణ మిషన్, సీతానగరంలో నిర్వహించబడ్డాయి. ఆ రోజు మధ్యాహ్నం జరిగిన బహిరంగ సభలో ముఖ్య అతిథులుగా స్వామి అక్షరాత్మానందజీ మహరాజ్, అధ్యక్షులు, రామకృష్ణ మఠం, రాజమండ్రి, స్వామి పరిజ్ఞేయానందజీ మహరాజ్, సంపాదకులు, రామకృష్ణ ప్రభ, రామకృష్ణ మఠం, హైదరాబాదు, స్వామి రఘునాయకానందజీ మహరాజ్, సర్కులేషన్ మేనేజర్, రామకృష్ణ ప్రభ, రామకృష్ణ మఠం, హైదరాబాదు, శ్రీ ఎస్.శ్యామసుందర్, ఐ.పి.ఎస్., సూపరిన్‌టెన్‌డెంట్ ఆఫ్ పోలీస్, గుంటూరు అర్బన్ పాల్గొన్నారు. శ్రీ ఎస్.శ్యామసుందర్ తమ సందేశాన్ని ఇస్తూ గ్రామీణ పేదలకు నాణ్యమైన విద్య అందించినప్పుడే దేశం పురోభివృద్ధి చెందుతుందని చెప్పారు. తదనంతరం పోటీల్లో విజేతలకు బహుమతి ప్రధానం జరిగింది. వ్యాసరచన పోటీల్లో కె.నాగ స్వాతి, జ్ఞానభారతి హైస్కూల్, మహబూబ్‌నగర్, టి.రినీష, రామకృష్ణ మిషన్ హైస్కూల్, సీతానగరం, ఎమ్.ధాత్రి, రామకృష్ణ మిషన్ హైస్కూల్, సీతానగరం, ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వక్తృత్వ పోటీల్లో కె.నాగ స్వాతి, జ్ఞానభారతి హైస్కూల్, మహబూబ్‌నగర్, ఎ.ధనుష్మంత్, రెజినా కార్మెలి కాన్వెంట్ హైస్కూల్, కొత్త పాలొంచా, ఇ..చరిష్మా, విక్రమ్ సక్సెస్ హైస్కూల్, శ్రీకాళహస్తి, విజయం సాధించారు. క్విజ్ పోటీల్లో ప్రథమ బహుమతి పొందిన టీమ్ : కె.నాగ స్వాతి, జ్ఞానభారతి హైస్కూల్, మహబూబ్‌నగర్, సి.హెచ్.ఉమామహేశ్వరి, సేయింట్ గర్ల్స్ హైస్కూల్, మాచర్ల, పి.జె.ఎమ్.సునయన, శ్రీ బాలాజీ విద్యాలయం, మచిలీపట్నం, ద్వితీయ బహుమతి పొందిన టీమ్ : ఎమ్.ధాత్రి, రామకృష్ణ మిషన్ హైస్కూల్, సీతానగరం, ఎస్.మాలతి, నాగార్జున పబ్లిక్ స్కూల్, రామనగరం, చల్లపల్లి, ఇ.చరిష్మా, విక్రమ్ సక్సెస్ హైస్కూల్, శ్రీకాళహస్తి, తృతీయ బహుమతి పొందిన టీమ్: టి.రినీష, రామకృష్ణ మిషన్ హైస్కూల్, సీతానగరం, కె.వి.బి.ర్.పార్థసారధి జడ్.పి. హైస్కూల్, అగిరిపల్లి, చండికా మనోజ్, శ్రీ బాలాజీ విద్యాలయం, మచిలీపట్నం.